స్వరములు ఏడైనా రాగాలెన్నో ॥2॥ హృదయం ఒకటైనా భావాలెన్నో

స్వరములు ఏడైనా రాగాలెన్నో ॥2॥

అడుగులు రెండైనా నాట్యాలెన్నో ॥2॥ అక్షరాలు కొన్నైనా కావ్యాలెన్నెన్నో

స్వరములు ఏడైనా రాగాలెన్నో ॥2॥

జననంలోన కలదు వేదన మరణంలోను కలదు వేదన ॥2॥

ఆవేదనలోన ఉదయించే నవవేదాలెన్నో నాదాలెన్నెన్నో నాదాలెన్నెన్నో

స్వరములు ఏడైనా రాగాలెన్నో ॥2॥

నేటికి రేపొక తీరని ప్రశ్న రేపటికి మరునాడొక ప్రశ్న

కాలమనే గాలానికి చిక్కి ॥2॥ తేలని ప్రశ్నలు ఎన్నెన్నో ఎన్నెన్నో

స్వరములు ఏడైనా రాగాలెన్నో ॥2॥

కనులున్నందుకు కలలు తప్పవు కలలున్నపుడు పీడకలలు తప్పవు ॥2॥

కలల వెలుగులో కన్నీరొలికే ॥2॥ కలతలు నీడలు ఎన్నెన్నో ఎన్నెన్నో

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy